విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- కే.కోటపాడు: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కే.కోటపాడులో 2023 విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక విలేకరులతో కలిసి ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అందిస్తున్న విశాలాంధ్ర క్యాలెండర్ వినూత్న రంగుల్లో అద్భుతంగా ఉంటుందని అన్నారు. విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణకు పాత్రికే యులు అందరూ ఐకమత్యంతో కలిసి ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. స్థానిక పాత్రికేయులు నేమాల సతీష్, ఎలమంచిలి ధర్మారావు, కుబిరెడ్డి సన్నిబాబు, వేగి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: విశాలాంధ్ర ప్రచురించిన 2023 క్యాలండర్‌ను

జనసేన నాయకులు, జీసీఆర్ ఫౌండేషన్ అధినేత గెద్దం బుజ్జి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి: 2023 వ సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆదివారం యలమంచిలి ఎంపీపీ,జెడ్పీటిసి సేనాపతి సంధ్యారాణి రాముల చేతుల

మీదుగా స్థానిక విశాలాంధ్ర పాత్రికేయులు గోవింద్ రావు, శ్రీనివాసులు ఆవిష్కరిం పజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రజల పక్షాన నిలిచే పత్రిక ఏదైనా ఉంది అంటే అది విశాలాంధ్ర అని, ప్రతి ఏడాది నాణ్యమైన క్యాలెండర్లను తయారు చేస్తున్నారని, ప్రతీ ఒక్కరిని ఆకర్షించే విధంగా చూడముచ్చటగా ఉన్నాయన్నారు. విశాలాంధ్ర సంస్థ అనేక సంచికలు పుస్తకాలు ఎక్కడ దొరకని విధంగా విశాలాంధ్ర బుక్ హౌస్ లో దొరుకుతాయని ఇప్పటికీ కూడా ఆయన విశాలాంధ్ర బుక్ హౌస్లో తాను కొనుక్కున్న పుస్తకాలున్నాయన్నారు. విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెంది ఉన్నత స్థాయిలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు విశాలాంధ్రకి శుభాకాంక్షలు తెలియజేశారు.

న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన బెహరా

విశాలాంధ్ర - గోపాలపట్నం: నూతన సంవత్సరం సందర్భంగా 91, 92 వార్డుల కార్యకర్తలతో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర రావు కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాసు దంపతులకు, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సీతమ్మ రాజు సుధాకర్, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, అధికారులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు కార్పొరేటర్ బెహరా వెంకట స్వర్ణలత శివ దేవి, బెహరా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బెహరా విజయ చైతన్య, బెహరా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బెహరా విజయ రవితేజ, జోనల్ కమిషనర్ మల్లు నాయుడు, చొప్ప నాగరాజు, 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, 91, 92 వార్డుల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలి

చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

విశాలాంధ్ర - చోడవరం: కొత్త సంవత్సరంలో ప్రతీ ఒక్కరూ సరికొత్త ఆశయాలు, లక్ష్యాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో శనివారం రాత్రి కార్యకర్తలు, ముఖ్య నేతలు, అధికారులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. గడిచిన ఏడాది అనుభవాలు, జ్ఞాపకాలతో కొత్త ఏడాదిలో ఉన్నత ఆశయాలతో నడవాలన్నారు. నూతన సంవత్సర వేడుకలకు తాను దూరంగా ఉంటానని, తన దగ్గరకు వచ్చి డబ్బు అనవసరంగా ఖర్చు చేసే బదులుగా అనాధలు, ఆశ్రమాలు, ఆసుపత్రి, పేదవారికి అవసరమగునవి సమకూర్చవలసిందిగా తన అభిమానులకు విజ్ఞప్తి చేసారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆనందపురం: నూతన సంవత్సర పర్వ దినాన భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదగా ఆనందపురం మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను ఆర్థిక సహాయంతో జనవరి 2023 క్యాలెండరు ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సొంత్యాం సర్పంచ్ లెంక రాంబాబు, కోరాడ రాంబాబు, పిల్లా రమణ, గవర ఈశ్వరరావు, జి.సోమినాయుడు, ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలోని పెంచిన నూ తన పింఛన్ సొమ్మును కన్వీనర్లు సర్పంచు రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు ఎం.విజయ కుమారి, అడవ బాబురావు పింఛనుదారులకు పంపిణీ చేశారు. రానున్న సంవత్సరంలో 3000 రూపాయలకు పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వలంటీర్లు టి.ఎల్. మూర్తి, దొర, గోపాలరాజు, పురుషోత్తం, కూర్మన్ రాజు పాల్గొన్నారు.

భక్తులకు మాస్క్ తప్పనిసరి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని ఆంగ్ల సవంత్సరం సందర్భంగా పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా నేడు ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై సి.ఎఫ్.ఓ సురేష్ బాబు సిబ్బందితో కొండపైన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భక్తులకు చేసిన ఏర్పాట్లపై పునః పరిశీలించి సలహాలు సూచనలు చేశారు.

బీచ్ పహారాలో సీపీ శ్రీకాంత్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో న్యూఇయర్ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి సమయంలో నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్ బీచ్ రోడ్డులో న్యూ ఇయర్ వేడుకల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు

జరగకుండా, యువత అల్ల ర్లను అదు పు చేసేందుకు సన్నాహాలు చేశారు. విశాఖ నగరంలో అనేక హొటల్స్‌లో, రిసార్ట్స్‌లో న్యూ ఇయర్ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. విశాఖ సాగర తీరంలో న్యూ ఇయర్ వేడుకలు కేరింతలతో ఉత్సాహంగా జరిగాయి. పోలీసులు అడుగడుగునా పహారా కాస్తూ నియంత్రణ చేశారు.

త్రినాథ్‌కు ఉత్తమ బ్యాట్స్‌మాన్ అవార్డు

విశాలాంధ్ర - మల్కాపురం: విశాఖపట్నం జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న సంస్థాగత లీగ్ టోర్నమెంట్‌లో 2022 సంవత్సరానికి గాను సిటీ పోలీస్ జట్టు విజేతగాను, గ్రేహౌండ్స్ జట్టు రన్నర్స్‌గాను నిలి చింది. ఈ టోర్నమెంట్ అత్యధిక పరుగులు సాధించిన సిటీ పోలీస్ టీం కెప్టెన్ వి.త్రినాథ్‌కు ఉత్తమ బ్యాట్స్ మాన్ అవార్డు ఇచ్చారు. ఏసీపీ సీఈలు శివారెడ్డి, విష్ణుకుమార్ రాజు చేతుల మీదగా ట్రోఫీలు అందించారు. కార్య క్రమంలో వీడీసీఏ సెక్రటరీ పార్థసారథి, ఎస్ఎస్ఆర్‌కే ప్రసాద్, టిఎస్ఆర్ ప్రసాద్, డిఎస్ఆర్ పురుషోత్తం రెడ్డి, సంజీవ్, రాజు పాల్గొన్నారు.

నూతన కార్యాలయంలోకి వెళ్లడమే లక్ష్యం

ఎంపీపీ పైలరాజు

విశాలాంధ్ర - రావికమతం: ఈ ఏడాది నూతన కార్యాలయంలోకి వెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎంపీపీ పైలరాజు అన్నారు. ఎంపీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వైసీపీ కార్యకర్తలు ఆదివారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. వీరందరినీ ఆప్యాయంగా పలకరించిన ఎంపీపీ మాట్లాడుతూ శిధిల భవనంలో మండల పరిషత్ అధికారులు బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినట్టు, మండల పరిషత్ కార్యాలయం నిర్మాణ పనులకు విధిగా నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే ధర్మశ్రీ హామీ ఇచ్చారన్నారు. అంతకుముందు సిబ్బంది, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

సింగర్భలో పెన్షన్ పెంపు వారోత్సవాలు

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని కొండిబ పంచాయితీ సింగర్భ గ్రామంలో పెన్షన్ పెంపు వారోత్సవాలు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్ర రామలక్ష్మి అధ్వర్యంలో పండుగ వాతావరణం తలపించేలా జరిగింది. ముందుగా ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్ర రామలక్ష్మి , రామచందర్ దంపతులకు క సింగర్భ, తోకవలస, నడిమివలస, గ్రామస్తులు మరియు గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామపంచాయతీ సర్పంచ్ పంచాడి పున్నమ్మ, గ్రామపెద్ద మనుషులు సింహాద్రి ,పరుశురాం, పలువురు శాలువా కప్పి ఆత్మీయతతో సన్మానించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోకి పూలమాలవేసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శి దామోదర్, వాలంటీర్లతో అవ్వ తాతలకు పెరిగిన పెన్షన్ తమ చేతులు మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దామోదర్ పంచాయతీ ఇతర సిబ్బంది, దిశా ప్రొటెక్షన్ వెల్ఫర్ ఫౌండేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శిరాగం బిమల, పంచాడి జగన్నాథం మాస్టర్,గ్రామ వాలంటీర్లు గ్రామస్తులు పెన్షన్ లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విమల, కసిరెడ్డి సత్యనారాయణ, ఎస్కె రెహమాన్, క్షేత్రపాల్, మురళి, శ్రీను, అశోక్, శంకర్, సత్యనారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

విశాలాంధ్ర - విశాఖ: సీపీఐ విశాఖ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలోని ట్రేడ్ యూనియన్ కోరమండల్ వర్కర్స్ యూనియన్, రైల్వే సీటీఎస్, ఆటో వర్కర్స్ యూనియన్, మహిళా సమాఖ్య, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తదితర నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్మికులు, యూనియన్ నేతలు సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు, ప్రజలు అందరు ఆనందంగా జీవించాలని జేవీఎస్ఎన్ ఆకాంక్షించారు. అలాగే

అనంత సామర్థ్య సంపన్నుడు పేరి శ్రీనివాసరావు

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అనంత సామర్థ్య సంపన్నుడిగా ఆచార్య పేరి శ్రీనివాసరావు నిలుస్తున్నారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆదివారం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఆచార్య పేరి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ సత్కార సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మూడున్నర దశాబ్ధాలుగా ఆచార్య పేరి శ్రీనివాస రావుతో తనకున్న అనుబంధాన్ని, స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, ఆచార్య కె.వెంకటరావు, ఆచార్య కుంజం నాగేశ్వర రావు, విజయానంద రావు, ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు, పరి శోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పేరి శ్రీనివాసరావు దంపతులను సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

ప్రముఖులకు శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ్ర - అనకాపల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాజకీయ వ్యాపార ప్రముఖులకు వారి వారి అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, జనసేన నియోజవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు తదితర ప్రముఖులకు జిల్లా నలుమూలల నుండి వారి అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావుకి శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర - యలమంచిలి/రాంబిల్లి: టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం నియోజకవర్గంలో మున్సిపాలిటీ, మండల స్థాయి టీడీపీ నాయకులు ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చాలు, స్వీట్స్ అందజేసి పుట్టినరోజు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి దూళి రంగ నాయకులు, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, రైతు సంఘం అధ్యక్షులు కొఠారు సాంబ, రాంబిల్లి మండల టీడీపీ అధ్యక్షులు దిన్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ప్రసాద్, ఐటీడీపీ మంగరాజు మాజీ సర్పంచ్‌లు ప్రసాద్, సత్యనారాయణ చిట్టిబాబు, టౌన్ సెక్రటరీ ఆడారి రమణబాబు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ఐటీడీపీ పెయ్యల రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ బి.శ్రీనివాసరావు, టౌన్ యూత్ అధ్యక్షుడు నమ్మి రమణ, బి.నాగేశ్వరరావు, డి.వెంకటస్వామి, గుర్రాల రాముల్, కరణం రవి, గొర్లె బాబురావు, మాజీ ఎంపిటిసి దేవుడు, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు అప్పలరాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు అజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి నాయకులు పాల్గొన్నారు.

మూడు నెలల వార్డెన్ విధానాన్ని తుంగలో తొక్కుతున్న హెచ్‌ఎంలు

జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం

విశాలాంధ్ర - హుకుంపేట: పాడేరు ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు సక్రమమైన మెనూ అందించే దిశగా ఐటీడీఏ పీవో తీసుకొచ్చిన మూడు నెలల వార్డెన్ విధానాన్ని కొంతమంది హెచ్ఎంలు తుంగలో తొక్కుతున్నారని స్థానిక జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం ఆరోపించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తూచా తప్పకుండా అమలు పరచాలని వారికి ప్రత్యేకంగా ఐటీడీఏలో సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది హెచ్ఎంలు ఈ విధానాన్ని పాటించటం లేదన్నారు. ఉదాహరణకు హుకుంపేట మండలం తీగల వలస పంచాయతీ అల్లంపుటు పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వార్డెన్ సమయం పూర్తి కావడంతో హెచ్ఎం మాత్రం ఇంతవరకు ఇంకొకరికి వార్డెన్‌ను నియమించకుండా జాప్యం చేస్తున్నారని వారు అన్నారు. దీనిపై అడిగిన సిబ్బందిపై తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని అంతవరకే కానీ ఏమైనా ఎక్కువ మాట్లాడితే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. అయితే మండలంలో చాలావరకు పాఠశాలలో పాత రొటేషన్ విధానాన్ని అమలు పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆ పాఠశాలలపై డిడి గాని స్థానిక ఏటీడబ్ల్యూఓ పర్యవేక్షణ చేస్తూ నడిపించాల్సి ఉన్నప్పటికీ వీరి నిర్లక్ష్యం కారణంగానే ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడే తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా తక్షణమే దీనిపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.

నగర మేయర్‌కు, కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాల సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జునలకు జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఆయన ఆరిలోవలోని మేయర్ క్యాంప్ కార్యాల యంలోను, తదుపరి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ని విడి విడిగా కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, పలువురు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్మిక నాయకులు తదితరులు కమిషనర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గాడి తప్పుతున్న పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - మధురవాడ: నూతన సంవత్సరం పెంచిన పింఛన్ల పంపిణీని సచివాలయ కార్యాలయాల వద్ద ఆదివారం 5, 7 వార్డుల కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిళ్ళా మంగమ్మలు నిర్వహించారు. 7వ వార్డు వాంబే కాలనీ 57, 58, 64, 65 సచివాలయాల ఉమ్మడి భవనం వద్ద కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ వెంకట్రావు టీడీపీ నాయకులతో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. సచివాలయాల వద్ద పింఛన్‌ల పంపిణీ కొనసాగడంతో ఇంటింటి పింఛన్ల పంపిణీ గాడి తప్పినట్లు అనిపిస్తోంది.

మానం ఆంజనేయులుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మాజీ ఎమ్మెల్యే, ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ ఎమిరిటస్ చైర్మన్ మానం ఆంజనేయులుకు పాయకరావుపేటకు చెందిన సీపీఐ నాయకులు పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావు వెంకట జగ్గారావు, మండల కార్యదర్శి వెలుగుల అర్జున్‌రావు, రౌతు రామచంద్ర, చొక్కా వీరబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న మాట ఇచ్చారు.....పెన్షన్ సొమ్ము పెంచారు

విశాలాంధ్ర - పాడేరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా అవ్వతాతలకు పెంచిన రూ. 2,750లను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదివారం ఉదయాన్నే పెన్షన్‌దారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఎన్నికల సమయంలో ఏదైతే మాటిచ్చారో... ఆ మాటకు కట్టుబడి ఈరోజు రూ.2,750 పెన్షన్ సొమ్మును పెంచారని తెలిపారు. జగనన్న చేసేదే చెబుతారని చెబితే చేస్తారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల సభ్యులు డాక్టర్ నర్సింగరావు, సర్పంచ్ రాంబాబు, వైసీపీ సీనియర్ నాయకుడు కన్నాపాత్రుడు, వెయ్యాకుల సత్య నారాయణ, నాయకులు, వలంటీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాంబాబు, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు కొడుకుగా నిలుస్తున్న జగన్

విశాలాంధ్ర - మునగపాక: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను భారంగా పిల్లలు భావిస్తున్న ఈ రోజుల్లో వారికి తోడుగా ఉన్నట్టు పింఛన్లు ద్వారా వాళ్ల కుటుంబంలో వారికి గౌరవం దక్కే విధంగా భరోసా కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మండల వైసీపీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, గ్రామ ఉత్సవ కమిటీ చైర్మన్ బొద్దేడ అప్పలనాయుడు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఏడాది 250 రూపాయలు పెంచుతున్నారని అన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు

విశాలాంధ్ర - కొయ్యూరు: మండల కేంద్రంలో ఎంపీపీ బడుగు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులు డాన్స్ పోటీలు ఉత్సాహంగా ఉల్లాసంగా సాగాయి. న్యూ ఇయర్ వేడుకలను పురస్క రించుకొని మండల కేంద్రంలో రంగవల్లులు, డాన్స్ పోటీలు నిర్వహించారు. ముగ్గులు డాన్స్ పోటీల్లో యువత ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొని తమ ప్రదర్శనలతో చూపరులను అలరింపజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా జనవరి 1న మండల కేంద్రంలో ముగ్గుల పోటీలు డాన్స్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తన సోదరుడు సిపిఐ నేత స్వర్గీయ బడుగు రామరాజ్యం ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఆయన మరణానంతరం తాను కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు. విద్యార్థులు యువతీ యువకులను ఉత్తేజపరిచేందుకే ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నూకాలమ్మ, తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ దుమంతి సత్యనారాయణ, చీడిపాలెం సర్పంచ్ సోమన్నదొర, తదితర పలువురు పాల్గొనగా ముగ్గులు డాన్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు.

వృద్ధుల ఆత్మగౌరవాన్ని పెంచిన జగనన్న

విశాలాధ్ర - అచ్యుతాపురం: వైఎస్ఆర్ పెన్షన్ కానుక వృద్ధు లకు ఆత్మగౌరవాన్ని, ఆర్థిక స్తోమతనిస్తుందని కో-జెడ్పిటిసి నర్మాల కుమార్ అన్నారు. ఆదివారం దోసూరు, గొల్లలపాలెం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఈగల అప్పలనర్సకు వేకువ జామున తన చేతుల మీదుగా పెన్షన్ అందించారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, కళాకారులకు, దివ్యాం గులకు, కళాకారులకు, నేతన్నలకు, మత్స్యకారులకు పెన్షన్ అందించడం వలన ఆత్మస్థైర్యాన్నిస్తుందని ఆయన అన్నారు.

నూతన నియామక కన్వీనర్లు పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండలంలో గల కొల్లాపుట్టు పంచాయతీ బూసివలస సచివాలయం కేంద్రంలో ఆదివారం 236 మంది అర్హులైన వైయస్సార్ పెన్షన్‌దారులకు స్థానిక సర్పంచ్ పి.రామ్మూర్తి ఆధ్వర్యంలో నూతనంగా నియామకమైన సచివాలయం కన్వీనర్ల చేతుల మీదుగా పెన్షన్లను పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పార్టీలకతీతంగా అవ్వ తాతలకు పింఛన్లు నేరుగా వారి ఇంటి ముంగిట గ్రామ వాలంటీర్ల ద్వారా తలుపు తట్టి చిరునవ్వుతో పలకరిస్తూ అందజేస్తున్న ప్రభుత్వం వైసీపీదేనని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ పి.జగన్నాదం, వార్డు సభ్యులు గ్రామ వాలంటీర్లు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

గాజువాక ఎమ్మెల్యే, పల్లాలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన జిప్సా

విశాలాంధ్ర - గాజువాక సిటీ: 2023 నూతన సంవత్సరం సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌ను కలిసి గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేటు పాఠశాల అసో సియేషన్ (జిప్సా) కార్యవర్గం అధ్యక్షుడు పి.భాస్కర్‌రావు, కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాస్, మురలి సుందర్, షణ్ముఖరావులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ADR ASSOCIATES
HOME LOANES
All Kinds
COMMERCIAL
AND
RESIDENTIAL
FLATS FOR SALE
9246672227

పాదయాత్రను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర – చీడికాడ: కింతలి నుండి ఘాటీరోడ్డు వరకు సోమవారం నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో నాయకులు, కార్యకర్తలతో ఆదివారం సమావేశమై మాట్లాడారు. కింతలివల్లపురం, పొంగలిపాక, గాదిరాయి మీదుగా ఘాటీరోడ్డు వరకు రహదారులు గుంతలు పడి అటుగా వస్తున్న ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. గతంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఈ రోడ్డు వైండింగ్ చేయాలని పాదయాత్రలు చేశారని తమ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికీ ఆ పాదయాత్ర గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని రహదారి నిర్మాణాలు చేపట్టాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల టిడిపి మండల అధ్యక్షులు మొల్లి దేవుడు, పైలా గోపి, పుట్టా సంతోష్, పోతల రమణమ్మ, పోతల చిన్నంనాయుడు, గండి ముసలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు దుస్తులు పంపిణీ చేసిన కౌన్సిలర్

విశాలాంధ్ర -యలమంచిలి రూరల్: నూతన సంవత్సరం సందర్భంగా శనివారం రాంనగర్ (17వవార్డు)కౌన్సిలర్ పదాల కావ్య శ్రీనివాసరావులు ఆ వార్డులో ఉన్న వాలంటీర్లు సమక్షంలో నూతన సంవత్సర వేడుకలులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డులో వున్న వాలంటీర్లు అందరూ చాలా నిజాయితీగా,అవినీతికి తావు లేకుండా కష్టపడి పనిచేస్తూ ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ నూతన సంవత్సర అభినంద సభలో పాల్గొన్న వాలంటీర్లు అందరికీ నూతన దుస్తులు,స్వీట్లు అందజేశారు. వాలంటీర్లు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర – చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా ఏడుగు రాళ్ల పల్లి గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి నూతనంగా పెంచిన 250 రూ.లతో కలిపి 2750/- రూ"లు పింఛనుదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సత్తిబాబు, వైస్ ఎంపీపీ ఎడమ అర్జున్, పీఏసీఎస్ ఛైర్మన్ ఉప సర్పంచ్ సచివాలయం కన్వీనర్‌లు విజయ్ రెడ్డి, బి.బాబురావు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రంపచోడవరం : వై.రామవరం మండల ఎమ్మార్వో ఆఫీస్ వద్ద వైయస్సార్ పింఛన్ కానుక కార్యక్రమంలో భాగంగా నూతన పెన్షన్లు, పెంచిన 2750 పింఛన్ లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీ అనుగుణంగా దఫా దపాలుగా అవ్వ తాతలకు పెన్షన్ పెంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ఎక్స్ ఎంపీటీసీలు, ఎక్స్ సర్పంచ్లు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో నూతనంగా పెంచిన పింఛన్లను ఆదివారం రేఖపల్లి, అన్నవరం, ఉమ్మడివరం గ్రామాల్లో సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపిపి కారం లక్ష్మి, రేఖపల్లి యంపిటిసి బంధం విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూనెం సత్యనారాయణ, శ్రీరామమూర్తి, పి.సత్తిబాబు, హజ్రత్, వైకాపా నాయకులు చిక్కాల బాలు, మడకం కన్నారావు, సోలా యేసు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందపురం: ఆనందపురం పంచాయతీ సర్పంచ్ చందక లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వ ఫ్రీ రేషన్, నూతనంగా పెరిగిన 2750 పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చందక లక్ష్మి, చందక సూరిబాబు, షిణగం రామారావు, చందక అప్పలస్వామి, శంకర్, గ్రామ పంచాయతీ వర్డ్ మెంబర్లు, వాలంటీర్స్, గ్రామస్తులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

32 కిలోల గంజాయితో ఆరుగురు నిందితులు అరెస్టు

విశాలాంధ్ర – కొయ్యూరు: అక్రమంగా తరలిస్తున్న 32 కిలోల గంజాయిని స్వాధీన పరుచుకుని ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కొయ్యూరు సీఐ స్వామినాయుడు తెలిపారు. తమకు అందిన ముందస్తు సమాచారంతో కొయ్యూరు మంప ఎస్ఐలు రాజారావు లోకేష్ కుమార్, సిబ్బందితో కలిసి చీడిపాలెం గ్రామ శివారులలో వాహన తనిఖీలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. అదే సమయంలో చింతపల్లి వైపు నుండి రెండు ద్విచక్ర వాహనాలపై అటుగా వస్తున్న ఆరుగురు వ్యక్తులు తమను చూసి తప్పించుకునే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకుని తనిఖీలు చేశామన్నారు. దీవ వారి వద్ద 32 కిలోల గంజాయిని కనుగొని గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను ఆరు సెల్ఫోన్లను స్వాధీన పరుచుకుని గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఆరుగురు నిందితులను అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు సీఐ తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: నూతన సంవత్సరంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. 2023 నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం తనను కలిసిన అధికారులు, సిబ్బంది , ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో అన్నిశాఖల ఉద్యోగులు, ప్రజలు సహకారం అందిస్తున్నారని, ఇదే సహకారాన్ని కొనసాగించాలని కోరారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికి సంతోషాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, ప్రతీ ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాథన్, డిఆర్వో ఎస్. శ్రీనివాసమూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో వి. మణిరామ్ ,ప్రాంతీయ సంయుక్త సంచాలకులు , సమాచార శాఖ ఉన్నారు . అనంతరం కలెక్టర్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు , తదితరులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సంఘం రూపొందించిన క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర – పాయకరావుపేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మంచా నాగమల్లేశ్వరి, సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, ఇంజరపు సూరిబాబు, ఐఎన్ మూర్తి, కువల కుమార్, పెంకే శ్రీను, గారా చంటి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో యువకులు రాణించాలి

విశాలాంధ్ర – కే కోటపాడు: యువత క్రీడల్లో రాణించాలని మండల జనసేన నాయకులు కుంచా అంజిబాబు అన్నారు. ఆదివారం మండలం గొల్లలపాలెం గ్రామంలో కడుపుట్ల గంగు నాయుడు చేతులమీదుగా యువకులకు క్రికెట్ కిట్టు అందించారు. క్రీడలను ప్రోత్సహించడానికి అనేక గ్రామాల్లో యువకులకు క్రీడా పరికరాల అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి ఈశ్వరరావు, రాజు మహేష్, గోవింద, కోటి శ్రీను, గణేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

సంజీవని నిధికి వి.ఎం.ఆర్.డి.ఏ. సిబ్బంది విరాళం

విశాలాంధ్ర – విశాఖ : నూతన సంవత్సరం సందర్భంగా వి.ఎం.అర్.డి.ఏ. ఉన్నతాధికారులు, ఉద్యోగులు కలిసి జిల్లాలో అనేక నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుని వారి జీవితాలలో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన సంజీవని నిధి డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ కు రూ. 2,38,500 లక్షలు స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చి తమ వంతు సహాయాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ వి. రవీంద్ర, కార్యదర్శి టి. వేణుగోపాల్, చీఫ్ అర్బన్ ప్లానర్ ఏ. ప్రభాకరరావు, ఎస్టేట్ అధికారి డి.లక్ష్మా రెడ్డి , చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ జి.నిర్మలమ్మ , చీఫ్ ఇంజినీర్ పి.శివప్రసాద రాజు, డిఎఫ్ఓ సిహెచ్. శాంతి స్వరూప్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణనాధుడి నిజరూప దర్శనం

విశాలాంధ్ర -చోడవరం: రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలన్నింటిలో చరిత్ర ప్రసిద్ధి కలిగిన చోడవరం స్వయం భూ గణనాధుడు ఆదివారం వేకువ జామున భక్తులకు నిజ రూపంలో దర్శనమిచ్చారు. నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా భక్తులు దర్శించుకునేందుకు వీలుగా కొద్ది సేపు స్వామి నిజరూప దర్శనానికి అనుమతి ఇచ్చారు. అనంతరం మేలుకొలుపులు, సుప్రభాత సేవ, పురుష సూక్త విధానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఇ. సత్యనారాయణ, ప్రధాన అర్చకులు కొడమంచిలి శ్రీనువాసరావు, చలపతిరావు, సంగీస మహేష్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – మల్కాపురం: స్థానిక క్రాంతి నగర్‌లోని శ్రీ సాయి లత పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల అధినేత రాంలాల్ మిత్ర మాట్లా డుతూ నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్లను, డైరీలను ఆవిష్కరించడం తమ స్కూలుకు సాంప్రదాయకంగా వస్తోందని అన్నారు. కోవిడ్ సందర్భంగా ఇటీవల రెండు సంవత్సరాలు ఆగినప్పటికీ, తిరిగి దీనిని ఈ సంవత్సరం పునరుద్ధరించడం ఆనంది ంచదగ్గ విషయం అని అన్నారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కేలండర్, డైరీ మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సమావేశంలో స్కూలు ప్రతినిధులు శైలజ, ప్రవల్లిక, స్థానిక పెద్దలు, చిన్నారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాడవాడలా

నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ న్యూ ఇయర్ కేకును కట్ చేసి క్రైమ్ రిపోర్టర్ లందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైమ్ రిపోర్టర్లు అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దాడి రవికుమార్, ఎం.ఎస్.ఆర్.ప్రసాద్ లతో పాటు ఈ వేడుకల్లో పలు పత్రికలు, చానల్స్ కు చెందిన బ్యూరో చీఫ్ లు క్రైమ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

పాడేరు: ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆదివారం పీఓ క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రాజెక్ట్ అధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పాడేరు శాసనసభ్యురాలు కే.భాగ్యలక్ష్మి, మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నర్సింగరావు, డిఆర్ఓ బి.దయానిధి, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వివిఎస్ ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్ఎం రాజు, ఉప సంచాలకులు ఐ.కొండలరావు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జమాల్ బాషా, ఉపాధ్యాయ సంఘాల నేతలు, పలువురు ప్రధానోపాధ్యాయులు, ప్రాజెక్ట్ అధికారిని కలిసిన వారిలో ఉన్నారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కు ఆయన క్యాంప్ కార్యాలయంలో పలువురు రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలియ జేశారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఓంశాంతి ప్రతినిధులు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పాడేరు శాసనసభ్యురాలు కే. భాగ్యలక్ష్మి, మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నర్సింగరావు, ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ దంపతులు, జెసి జె శివ శ్రీనివాసు, ఐటీడీఏ పిఒ రోణంకి గోపాల కృష్ణ, సబ్ కలెక్టర్ వి అభిషేక్, డిఆర్ఓ బి. దయానిధి, ఉపాధ్యాయులు, కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

చీడికాడ: నూతన సంవత్సరం సందర్భంగా టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు పైలా ప్రసాద రావుకు కార్యకర్తలు, నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరంఆయన చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఈ కొత్తసంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

వి.ఆర్.పురం: నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు జిల్లా పోలీసు ప్రధాన అధికారి (సూపర్డెంట్ ఆఫ్ పోలీస్) చిన్న చిన్న గ్రామాల్లో పర్యటించి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. యువత చెడు అలవాట్లు వైపు మళ్ళకుండా మంచిగా వుండాలన్నారు. ఎస్. పి సతీశ్ కుమార్, చింతూరు ఏ.ఎస్.పి మహేష్వర రెడ్డిలు వి.ఆర్. పురం మండలం వడ్డిగూడెం గ్రామంలో ఆత్మీయ కలయిక ప్రోగ్రామ్ ద్వారా చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం ఎస్ఐ దుర్గాప్రసాద్, పోలీస్ సిబ్బంది నిర్మల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాయకరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జిల్లా గ్రంథాయల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ఇంటి వద్ద, టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టి బాబు ఇంటి వద్ద, టీడీపీ కార్యాలయంలో గొర్లెల రాజబాబు ఆధ్వర్యంలో, వైసీపీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు ఇంటి వద్ద, వైజంక్షన్ వద్ద వైసీపీ పట్టణ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో, సర్పంచ్ గారా ఉషశ్రీ ఇంటి వద్ద, ఉప సర్పంచ్ జగతా భవాని ఇంటి వద్ద, కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో, మండలంలోని పెంటకోట గ్రామంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యంలో, గుంటపల్లి గ్రామంలో జనసేన నాయకులు గెద్దం బుజ్జి ఇంటి వద్ద, నామవరం గ్రామంలో ఎంపీపీ ఇసరపు పార్వతి ఇంటి వద్ద, తాపీ పనివారుల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

యలమంచిలి: కోటి ఆశలు.. కొంగొత్త ఆశయాలతో ప్రజలు నూతన ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టారు. చిన్నా పెద్ద అని తేడాలేకుండా ప్రజలంతా సంబరాల్లో మునిగిపోయారు. 2022కి వీడ్కోలు.. 2023కి వెల్‌కమ్ చెబుతూ ఆనంద డోలికల్లో తేలిపోయారు. 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ కేకలు వేస్తూ కేక్‌లు కట్‌చేసి ఆటపాటలతో ఎంజాయ్ చేస్తూ కొత్త సంవత్సరాన్ని నిండుమనసుతో ఆహ్వానించారు.

రంపచోడవరం : 2023 నూతన సంవత్సరములో ఏజెన్సీలోని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి ఏజెన్సీ ని మంచి అభివృద్ధి పథంలో నడిపించే విధంగా అందరు కృషి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఐటీడీఏ ప్రాంగణంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి నూతన సంవత్సర కేకులు ప్రాజెక్టర్ అధికారి కట్ చేయడం జరిగింది.

చింతపల్లి: నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. 2022 నుంచి 2023 ఏడాదిలోకి అడుగిడిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారాలక్ష్మీ (పద్మ), మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లిలతో కలిసి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ను ఆయన చాంబర్లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచారు. ఏఎస్పీని కలిసిన వారిలో వైకాపా నాయకులు దాసరి మత్స్యరాజు, దురియా హేమంత్ కుమార్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల టీడీపీ నాయకులు మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్‌వై. పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, మండల ప్రధాన కార్యదర్శి వబ్బలరెడ్డి గోవింద్, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి, తామరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోసూరు శ్రీను, నగరం మాజీ సర్పంచ్ రమణ, మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము కలిసి ఉన్నారు.

చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని మన్య సీమలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా యు పాయింట్ వద్ద పర్యాటకులతో పోటెత్తింది. సుదూర ప్రాంతాల నుండి పర్యటకులు దట్టమైన అటవీ ప్రాంతంలో మారేడుమిల్లి ఘాట్ మార్గంలో యు పాయింట్ వద్ద పర్యాటకులు సెల్ఫీలు దిగుతూ పండుగ వాతావరణం నెలకొంది. పచ్చని ఆహ్లాదకరమైన అటవీ. కొండల మధ్య వయ్యారంగా గలగల పారుతూ చూ పరుల మనస్సు ను కట్టిపడేస్తున్న సోకిలేరు వాగు ఒంపు సొంపులు వద్ద పర్యాటకులు సెల్ఫీలు దిగుతూ ఆనందభరితంగా కేరింతలు కొట్టారు. కొందరు పర్యటకులు అక్కడే నూతన సంవత్సర కేకులను కూడా తెచ్చుకొని వేడుక జరుపుకున్నారు. పిల్లాపాపలతో బంధుమిత్రులతో అక్కడ వాతావరణం ఒక పెద్ద పండుగను తలపించింది. నిత్యజీవితంలో ఉరుకులు పరుగుల మధ్య యాంత్రికంగా సాగే మనిషి జీవితం ప్రశాంతతను కోల్పోవడం ఆనందించే అవకాశం లేకుండా ఉన్న ఈ రోజుల్లో ఏజెన్సీ మన్య ప్రాంతంలో అహ్లాదాన్ని మానసిక ప్రశాంతతను పొందేందుకు ఎంతో తోడ్పడుతుంది.

గీత కార్మికులు యాత సంఘంనకు న్యాయం జరిగేలా చూస్తాం

విశాలాంధ్ర – కశింకోట: గీత కార్మికులు యాత ఉపకులాలు న్యాయం జరిగేలా చూస్తాము అని ఉత్తర ఆంధ్ర యాత సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షుడు పిల్లి నూకరాజు అన్నారు. మండలంలోని తాళ్ళపాలెం జంక్షన్ సమీపంలో ఆదివారం సాయంత్రం గీత,యాత సంఘం సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గీత కార్మికుల ప్రభుత్వ పథకాల అందించాలని ప్రభుత్వం కోరడం జరిగింది అన్నారు. మండలంలోని పలువురు గీత కార్మికులు పింఛను అర్హత ఉన్న ప్రభుత్వ మంజూరు చేయలేదు అని, వాహనాలు రేషన్ కార్డు లో గీత కార్మికుడు ఉన్న వితంతు, వృద్ధాప్య పింఛను ఉన్నాయి అని సచివాలయం నుంచి నమోదు కావడం లేదు అని పలువురు అయిన దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కశింకోట, అచ్చర్ల గీత కార్మికులు సంఘం అధ్యక్షులు కట్టా ఈశ్వరరావు, దుంగా ఈశ్వరరావు, చిన్ని శ్రీనివాస రావు, యాత సాంస్కృతిక సేవా సంఘం సిబ్బంది యల్.నాగరాజు ,దుంగా తాతారావు గీత కార్మికులు పాల్గొన్నారు.

పదవులకే వన్నె తెచ్చిన నాయకుడు పప్పల

విశాలాంధ్ర-మునగపాక: టీడీపీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గంలో పార్టీకి వెన్నెముకగా నిలిచిన సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మండల తెలుగుదేశం అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన జన్మదినాన్ని ఆయన నివాసంలో నూతన సంవత్సర వేడుకలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ టీటీడీ చైర్మన్ వంటి అనేక పదవులు పొందిన నిస్వార్థంగా ప్రజల శ్రేయస్సుకోసం పనిచేసిన ఏకైక నాయకుడు పప్పల చలపతిరావు అని నాయకులు పొగిడారు. ఈ కార్యక్రమంలోఅనకాపల్లి పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ

కడియం అనురాధ, క్లస్టర్ ఇంచార్జ్ కూరపాటి వీర రాజశేఖర్, అనకాపల్లి పార్లమెంటరీ తెలుగు యువత అధికార ప్రతినిధి మళ్ళ రాజేష్, శరగడం యోగ నాగేశ్వరరావు, ఉలింగల సంతోష్, వెంకీ నాయు డు, కర్రి ఉస్తాల్ నాయుడు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గణబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర – మల్కాపురం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబుని 61వ వార్డు టీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 61వ వార్డు టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి, సర్వసరి శ్రీను పోల్ రెడ్డి, ఉరుకూటి పైడిరాజు, బర్ల కనకరాజు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జీవీఎంసీ కోపరేటివ్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: జీవీఎంసీ నాన్ పి హెచ్ ఎంప్లాయిస్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ క్యాలెండర్ ను నగర మేయర్ హరి వెంకట్ కుమారి ఆదివారం ఆవిష్కరించారు. జీవీఎంసీ ఉద్యోగులకు సొసైటీ ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా మేయర్ కొనియాడారు. సొసైటీ అధ్యక్షులు వివి వామన రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ఎల్లయ్య, యూనియన్ కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్మడి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.